1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 282 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 01 అక్టోబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 282 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 01 Octoberber 2025 PAGES : 8 PRICE : 3/-


## జనవరి నాటికి అమరావతిలో
# క్వాంటం కంప్యూటింగ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)



పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఎప్పుడూ ఆకర్షిస్తూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబుఅన్నారు. దిల్లీలో నిర్వహించిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్' డాక్యుమెంటరీ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. "ఆదాయం సృష్టించడం ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంతో పాటు పేదరికాన్ని నిర్మూలించవచ్చు. 2024-25 లో 8.25 వృద్ధిరేటు సాధించాం. ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో పలు పాలసీలు తీసుకువచ్చాం. సులభతర వాణిజ్యం నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం.

ఏపీలో ఏడోసారి సీఐఐ సదస్సు నిర్వహించబోతున్నాం. ఇప్పటికే పలుమార్లు వివిధ దేశాల్లో పారిశ్రామికవేత్తలను కలిశాను. వారితో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నాం. రాష్ట్రాలను ప్రమోట్ చేసుకోవడానికి సీఐఐ శక్తిమంతమైన వేదిక. రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండా భారత వృద్ధి సంపూర్ణం కాదు. రాష్ట్రాలు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇది సరైన వేదిక. దేశం నుంచి దావోస్ వెళ్తున్న నాయకుల్లో నేను ముందుంటాను. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కిలోమీటర్ల మేర తీర ప్రాంతం కలిసి వచ్చే అంశం. ఏపీలో ప్రతి 50 కి.మీ కు పోర్టు ఏర్పాటు చేయాలనేది ఆలోచన. -మిగతా 2లో

## సర్దుబాటు ఛార్జీల భారాన్ని ప్రభుత్వం ఉపసంహరించాలి
### కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల డిమాండ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)



విద్యుత్తు వినియోగదారులపై విధించిన రూ.15 వేల కోట్ల సర్దుబాటు ఛార్జీల భారాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. అలాగే అమల్లో ఉన్న విద్యుత్తు ఛార్జీల్లో 30% మేర తగ్గిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన మాటకు చంద్రబాబు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 'కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో ప్రజలపై రూ.15,780 కోట్ల ట్రూ అప్ భారం మోపింది. ట్రూ డౌన్‌తో తగ్గిన భారం రూ.923 కోట్లు తిరిగి చెల్లించాలని రెగ్యులేటరీ కమిషన్ మొట్టికాయ వేసింది. అయితే, కూటమి ప్రభుత్వం ఛార్జీలు తగ్గించిందని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు' అని షర్మిల మండిపడ్డారు.

## ట్రూడౌన్‌పై మండలిలో ప్రకటన చేయాలనుకున్నాం..



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)

విద్యుత్తు ఛార్జీల తగ్గింపు గురించి శాసనమండలిలో ప్రకటన చేయాలనుకున్నామని..కానీ వైకాపా సభ్యులు కాఫీ, టీ అంటూ గోలతో అడ్డుకున్నారని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మండిపడ్డారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం యూనిట్‌కు 13 పైసల మేర ఛార్జీ తగ్గించిందని, నవంబరు ఒకటి నుంచి ఇది అమల్లోకి రానుందని వివరించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "వైకాపా ప్రభుత్వం విద్యుత్తు వ్యవస్థను పూర్తిగా -మిగతా 2లో

## విశాఖ భాగస్వామ్య సదస్సుకు రండి
### దక్షిణ కొరియా సంస్థలను ఆహ్వానించిన మంత్రుల బృందం
### ఎల్‌జీతో పాటు పలు సంస్థల ప్రతినిధులతో సమావేశం

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 30)

ఈనాడు, అమరావతి: అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా విశాఖలో నవంబరు 14, 15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నట్లు మంత్రుల బృందం దక్షిణ కొరియాకు చెందిన



2

## అణు బ్లాక్‌మెయిల్‌కు భారత్ భయపడదు: సీడీఎస్ అనిల్ చౌహాన్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 30)

భవిష్యత్తులో యుద్ధాల స్వభావం పూర్తిగా మారిపోనుందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. భవిష్యత్తులో అణు బెదిరింపులు , రేడియో ధార్మిక పదార్థాల ప్రయోగాలు వంటి వాటిని ప్రచంచదేశాలు యుద్ధతంత్రాలుగా వినియోగించే అవకాశం ఉందన్నారు. అలాంటివాటిని



ఎదుర్కోవాలంటే అణ్వాయుధాల నుంచి వచ్చే రేడియో ధార్మిక కాలుష్యంతో డీల్ చేయడంపై భారత్‌లో శిక్షణనివ్వాల్సిన అవస రముందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల న్నారు. మిలిటరీ నర్సింగ్ సర్వీసెస్ 100 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవంలో ప్రసంగిస్తూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.భవిష్యత్తులో ఇతరదేశాల నుంచి వచ్చే అణు బెదిరింపుల కు వ్యతిరేకంగా పోరాడాలంటే భారత్ -మిగతా 2లో

## కేంద్రంతో ఘర్షణ వద్దు.. నరేంద్ర మోదీని నమ్మండి సిద్ధరామయ్య ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)



కేంద్ర ప్రభుత్వంతో నిత్యం ఘర్షణ పడవద్దని, అలాంటి చర్యలు ఆశించిన ఫలితాలను ఇవ్వవని కేంద్ర మంత్రి కుమారస్వామి కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని విశ్వసించాలని అన్నారు. మీ విజ్ఞప్తిని ఆయనకు సమర్పిస్తే, కేంద్రం తప్పకుండా స్పందిస్తుందని తెలిపారు. కేంద్రం పట్ల అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరిని విడనాడాలని ఆయన హితవు పలికారు.ఉత్తర కర్ణాటకలో భారీ వర్షాలు, వరదల తీవ్ర నష్టం కలిగిస్తున్నప్పటికీ, ఇప్పటి వరకు కర్ణాటక రాష్ట్రం నుంచి ఒక్క మంత్రి కానీ, అధికారి కానీ కేంద్ర మంత్రులను కలవలేదని ఆయన ఆరోపించారు. సహాయక చర్యలు చేపట్టడానికి బదులు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేస్తే ఎలా? అని ప్రశ్నించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిందని, కానీ ఇప్పటివరకు రాష్ట్రం నుంచి ఒక్క మంత్రి కూడా వచ్చి తనను కలవలేదని ఆయన అన్నారు.

విమర్శలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని, ఢిల్లీకి వచ్చి కేంద్రంతో చర్చించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. కులగణన వంటి అసంబద్ధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని, ఇది కొత్త -మిగతా 2లో

## ఎయిర్ బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)

మేకిన్ ఇండియా అమలుకు తొలిసారి దిల్లీలో ఎయిర్‌బస్ బోర్డు సమావేశం జరిగింది. ఈ భేటీకి ఏపీ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. రాష్ట్రానికి రావాలని ఎయిర్‌బస్ ప్రతినిధులను లోకేశ్ ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరో స్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో -మిగతా 2లో

## విశాఖ సదస్సుకు రండి.. దక్షిణ కొరియాలో ప్రముఖ సంస్థలను ఆహ్వానించిన ఏపీ మంత్రులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 30)



దక్షిణ కొరియాలో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి బృందం పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు, దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులను కలిశారు. కియా కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి..ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు వివరించిన మంత్రులు, విశాఖలో నవంబర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు రావాలని ఆహ్వానించారు. సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, ఉన్నతాధికారులు.. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే గ్రూప్‌ను ఏపీకి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## త్వరగా రిప్లై ఇవ్వండి.. లేదంటే.. - హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 30)


గాజాలో యుద్ధం ముగింపునకు తాము సూచించిన శాంతి ఫార్ములాపై హమాస్ స్పందన తెలియజేసేందుకు మూడు, నాలుగు రోజులు గడువు ఇస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. లేదంటే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఈ ఒప్పందానికి అంగీకరించకుంటే ముగింపు విషాదంగా ఉంటుందని హెచ్చరించారు. ఇదే అంశంపై వైట్‌హౌస్ బయట మీడియాతో మాట్లాడారు."ఈ ప్రతిపాదనపై భాగస్వామ్య పక్షాలన్నీ స్పందించాయి. ఇజ్రాయెల్ సహా అరబ్ దేశాలు అంగీకరించాయి. ముస్లిం దేశాలు కూడా ఓకే చెప్పాయి. హమాస్ స్పందన కోసం వేచి చూస్తున్నాం. వారు అంగీకరిస్తారో లేదో తెలియదు. మూడు-నాలుగు రోజులు వేచి చూద్దాం. ఒకవేళ అంగీకరించకుంటే ముగింపు చాలా విషాదంగా ఉంటుంది. ఇజ్రాయెల్ ఏం చేయాలో అది చేస్తుంది" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.కాల్పుల విరమణగా పేర్కొంటున్న ఈ శాంతి ఒప్పందం ప్రకారం.. 72 గంటల్లో బందీలను హమాస్ విడిచిపెట్టాలి. ఇజ్రాయెల్ కూడా క్రమంగా గాజా నుంచి సైన్యాన్ని ఉపసంహరించుకునేలా ప్రతిపాదనలు చేశారు. అయితే, దీనిపై హమాస్ చర్చలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. రాజకీయ, సైనిక నాయకత్వంతో సంప్రదింపులు -మిగతా 2లో

# ఆవుల యజమానులకు హెచ్చరిక

**ఐదు రోజులలో మీ ఆవులు తీసుకెళ్లకపోతే**

**శ్రీశైలం గోఆశ్రమానికి తరలిస్తాం**

**మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 30)**

బాపట్ల పురపాలక సంఘ పరిధిలో రోడ్లపై ఆవుల సంచారం అధికంగా ఉండట వలన రోడ్లమీద వెళ్ళు వాహనదారులకు, పాదాచార్లకు ఆటంకం, ప్రాణ నష్టం, ప్రమాదములుగా మారి, పారిశుద్ధ్యమునకు ఇబ్బందికరంగా ఉండటవలన ఆవులను పట్టణ పరిధిలోని రోడ్ల మీద వదల రాదన్నారు. గతంలో మైకు ద్వారా, కరపత్రముల ద్వారా అనేకమార్లు సామాజిక మాధ్యమాల ద్వారా తెగేలియజేసిన కానీ ఆవుల యజమానులు పెడచెవిన పెట్టడం జరిగింది. మునిసిపల్ కార్యాలయం నుండి ఆవుల యజమానులకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. కానీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన సోమవారం రాత్రి పట్టణంలో సంచరించు ఆవులను పట్టుకొనుట జరిగింది. పట్టణంలో విచ్చలవిడిగా వదిలిన ఆవుల యజమానులు పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి శానిటరీ ఇన్స్‌పెక్టర్‌ని కలిసి అపరాధ రుసుము చెలించి వారి ఆవులను తీసుకు వెళ్ళవలసినదిగా మునిసిపల్ కమిషనర్ తెలియజేయడమైనది. ఈ పత్రిక ప్రకటన వెలువడిన 5 రోజుల లోపల వారి వారి ఆవులను తరలించుకొని పోవుటకు రాని ఎడల సదరు ఆవులను 8.10.2025న శ్రీశైల గోఆశ్రమానికి తరలించబడునని మున్సిపల్ కమిషనర్ అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# జనవరి నాటికి అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్

రాష్ట్రంలో మరిన్ని విమానాశ్రయాలు నిర్మించబోతున్నాం. ఉత్తమమైన లాజిస్టిక్స్‌కు కేంద్రంగా ఏపీని చేయాలనేది ఆలోచన స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నినాదంతో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి 2.47 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది యోచన. 10 విధానాలు నిర్దేశించుకుని లక్ష్యం సాధనకు కృషి చేస్తున్నాం. ఉపాధి, పేదరిక నిర్మూలన, ఉత్తమ లాజిస్టిక్స్ ద్వారా లక్ష్య సాధనకు చర్యలు తీసుకుంటాం. సమ్మిళిత వృద్ధి రేటుతో ఏపీ ముందుకెళ్తోంది. పీపీపీ విధానం ద్వారా ఆదాయం సృష్టించాం. ప్రస్తుతం రాష్ట్రంలో పీ4 విధానం అమలు చేస్తున్నాం. ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో సమ్మిళిత వృద్ధిరేటు సాధనకు చర్యలు. స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. జనవరి నాటికి అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ఏర్పాటుకు చర్యలు. రెండేళ్లలో రాష్ట్రంలో క్వాంటం కంప్యూటర్ల తయారీ చేపడతాం" అని సీఎం వివరించారు.

# అణు బ్లాక్‌మెయిల్‌కు భారత్ భయపడదు: సీడీఎస్ అనిల్ చౌహాన్

అన్నిరకాలుగా సిద్ధంగా ఉండాలని అనిల్ చౌహాన్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ప్రధాని మోదీ తమతో మాట్లాడుతూ.. భారత్ అణు బెదిరింపులకు ఎన్నడూ భయపడకూడదని చెప్పినట్లు అనిల్‌చౌహాన్ తెలిపారు. అందుకు అనుగుణంగా దేశంలో రక్షణ వ్యవస్థను, ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేసుకోవాలని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలు భారీగా అణ్వాయుధాల తయారీని చేపడుతున్నాయన్నారు. 1926లో స్థాపించిన మిలిటరీ నర్సింగ్ సర్వీస్ వందేళ్లుగా దేశ సైన్యానికి అందిస్తున్న సేవలను అనిల్ చౌహాన్ కొనియాడారు. సైనికులు యుద్ధాల్లో ఉన్నా, సముద్రాలపై ఓడల్లో ఉన్నా, నర్సింగ్ సిబ్బంది అన్ని అడ్డంకులకు ఎదురెళ్తూ వారిని కాపాడుతున్నారని అన్నారు.

# విశాఖ భాగస్వామ్య సదస్సుకు రండి

వివిధ సంస్థల ప్రతినిధులకు తెలిపింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, ఎల్ఎస్ గ్రూప్, షూఆల్స్, ఎస్‌కె హైనిక్స్ సంస్థల ప్రతినిధులతో బృందం సమావేశమైంది. విశాఖలో నిర్వహించనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానించింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయా కంపెనీల ప్రతినిధులకు మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి బృందం వివరించింది. సీనియర్ అధికారులు ఎంటీ కృష్ణబాబు, కాటమనేని భాస్కర్, ఈడీబీ అధికారులు మంత్రుల వెంట ఉన్నారు.

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఎల్‌జీ కంపెనీ ప్రతినిధులతో మంత్రుల బృందం సంస్థ ప్రధాన కార్యాలయంలో సమావేశమైంది. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల పరిస్థితులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి వారికి వివరించింది. విద్యుత్ ఉపకరణాల తయారీ రంగంలో గుర్తింపు పొందిన ఎల్ఎస్ గ్రూప్ కంపెనీ ప్రతినిధులతో బృందం సమావేశమైంది. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రతిపాదనలు పరిశీలించాలని సంస్థ ప్రతినిధులను కోరింది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి ఊతమిచ్చే వినూత్న విధానాలను అమలు చేస్తున్నట్లు వివరించింది. పూర్తి స్థాయి పెట్టుబడులతో వచ్చే కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొంది. మెడికల్, స్మార్ట్ షూ తయారీలో అగ్రగామి 'షూ ఆల్స్' సంస్థ ఛైర్మన్ చెవోంగ్ లీతో సమావేశమై పెట్టుబడుల ప్రతిపాదనలపై బృందం చర్చించింది. రాష్ట్రంలో మెమరీ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు అపార అవకాశాలు ఉన్నాయని ఎస్‌కే హైనిక్స్ సంస్థ ప్రతినిధులకు మంత్రుల బృందం వివరించింది. ఏపీలో సెమీకండక్టర్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరింది. ఆ సంస్థ ప్రతినిధులు, గ్లోబల్ గ్రోత్ స్ట్రాటజీ ఈవీపీ హెడ్ జున్ చోయ్‌లకు వివరించింది.

# ఎయిర్ బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా రిప్లై ఇవ్వండి.. లేదంటే.. - హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక

ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, సంక్లిష్టతల కారణంగా వీటికి మరిన్ని రోజులు పట్టే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు ఇజ్రాయెల్-గాజా సంక్షోభంపై ట్రంప్ సూచించిన శాంతి ప్రణాళికపై భారత్ ఇప్పటికే స్పందించింది. ట్రంప్ ప్రతిపాదనను స్వాగతించిన ప్రధాని మోదీ.. దీర్ఘకాలిక శాంతికి మార్గమని అన్నారు. ఫ్రాన్స్, ఇటలీ ప్రధానులు కూడా ట్రంప్ ప్రణాళికకు మద్దతు ప్రకటించారు. హమాస్ మాత్రం తమవద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెలీలను వదిలేయడానికి సిద్ధంగా ఉన్నామని, ట్రంప్ సూచించిన ప్రణాళికపై మాత్రం అధ్యయనం చేసి అభిప్రాయం వెల్లడిస్తామని చెబుతోంది.

# కేంద్రంతో ఘర్షణ వద్దు.. నరేంద్ర మోదీని నమ్మండి సిద్ధరామయ్య ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచన

సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరించారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలవుతున్నాయా, అవి ప్రజలకు మేలు చేస్తున్నాయా అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా బెంగళూరు నగర పరిస్థితిని కూడా ఆయన ప్రస్తావించారు. ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేదని, పైగా ఇప్పుడు బస్సు ఛార్జీలు పెంచడంలో ప్రైవేటు సంస్థలతో ప్రభుత్వం పోటీ పడుతోందని విమర్శించారు. బెంగళూరు నగరంలో ఏసీ గదుల్లో కూర్చుని సమయం వృథా చేస్తే సమస్య పరిష్కారం కాదని వ్యాఖ్యానించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని హితవు పలికారు. వరదల కారణంగా కర్ణాటక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్రపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఏం చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. మీడియా, ప్రతిపక్షాలు వరద అంశంపై ప్రశ్నించడంతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారని వ్యాఖ్యానించారు. తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, లేదంటే వారం రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోనే ఉండేవాడినని అన్నారు.

రైతులను ఆదుకోవడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో రుణాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 35 శాతం రుణాలను పంపిణీ చేశానని తెలిపారు. ప్రస్తుతం రుణ పంపిణీ 17 శాతానికి పడిపోయిందని కుమారస్వామి పేర్కొన్నారు.

# ట్రూడౌన్‌పై మండలిలో ప్రకటన చేయాలనుకున్నాం..

నాశనం చేసింది. అనాలోచితంగా పీపీఏలు రద్దు చేసింది. కమీషన్ల కక్కుర్తితో ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లను అధిక ధరకు కొనుగోలు చేసింది. హిందూజా సంస్థకు రూ.1,400 కోట్ల లబ్ధి చేకూర్చింది. అధిక ధరకు విద్యుత్తు కొనుగోలు చేయడంతో రూ.10,892 కోట్ల మేర ప్రభుత్వానికి నష్టం వాటిల్లింది" అని మంత్రి తెలిపారు.

# శ్రీ కోదండ రామాలయంలో లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 30)**

బద్వేల్ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు తంగి పవన్ కుమార్ శర్మ, లక్ష్మీనారాయణ శాస్త్రీయ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్రనామ అర్చనతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. అలాగే రాత్రి శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయతాతలుగా కీర్తిశేషులు కనిశెట్టి రమణయ్య, సతీమణి కుమారి, కుమారులు రాధాకృష్ణ సతీమణి ప్రత్యూష, శివశంకర్ ప్రసాద్ సతీమణి నాగ కీర్తన రాధాకృష్ణ హెూటల్ ఆర్‌కె బ్రదర్స్ కుటుంబ సభ్యులకు స్వామి వారి సన్నిధిలో ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్దన్‌రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు తులసి సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు నూకల రెడ్డయ్య, జాయింట్ సెక్రటరీలు వల్లంకొండు సత్యనారాయణ, విశ్వనాధుల శ్రీరాములు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, జాయింట్ ట్రజరర్ తులసి శివతేజ, కొలిశెట్టి శివప్రసాదరావు, చాటకుండు వెంకట సుబ్బారావు, తోటంశెట్టి సతీష్ యలకంటి సుబ్బరాయుడు, బ్రహ్మదండ వెంకటసుబ్బయ్య, సముద్రాల లక్ష్మీనరసింహారావు, తులసి సుబ్బారావు, చిన్ని నవీన్ కుమార్, సాదు కృష్ణ, జూటూరు సురేష్ బాబు, సగల నాగరాజ తో పాటు పలువురు కమిటీ సభ్యులు ఉభయదారులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. పలువురు ఉభయదాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు విషెస్ సంఖ్యల తరలివచ్చి స్వామివారికి కాయ, కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి

**వైసిపి ప్రకాశం జిల్లా ఎస్సి సెల్ ఆధ్వర్యంలో**

**అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన**

**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**

స్థానిక ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద గల అంబెద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నాడు వైసిపి ప్రకాశం జిల్లా ఎస్సి సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. వైసిపి ఎస్సీ సెల్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గాలిమూటి దేవప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను ఆపాలని, మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేస్తూ తీసుకువచ్చిన జిఓ ని వెంటనే రద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈరోజు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం అయినది. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గాలిమూటి దేవ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు వైద్యాన్ని మరియు వైద్య విద్యను పేదలు ఎస్సీ ఎస్టీలకు దూరం చేసే కుట్రలో భాగమే ఈ ప్రైవేటీకరణ అన్నారు. మాజీ శాసనసభ్యులు కసుకుర్తి ఆదెన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిలకా ఇశ్రాయేలు, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దుడ్డు వినోద్, ఎస్సీ సెల్ ఒంగోలు పట్టణ అధ్యక్షులు గోపీ చంద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు, పొదిలి మండల మాజీ ఎంపిపి కే నరసింహారావు, జె ఇశ్రాయేలు, మధు, కంభంపాటి సన్నిబాబు, జి సామేలు, డగ్లస్, దర్శి నియోజకవర్గ అధ్యక్షులు జి ఏసుదాసు, మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షులు ఆదిమూలపు లూకా, పూనూరి దేవదానం, సంతనూతలపాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు తేళ్ల పుల్లారావు, మద్దిపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి విల్సన్, మద్దిపాడు మండల కల్చరల్ వింగ్ అధ్యక్షులు కావూరి యేసోబు, తదితరులు పాల్గొన్నారు. ఒంగోలు పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం బుజ్జి, నాయకులు చావలి పీటర్, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉన్నం జనార్ధన్ (బుజ్జి), సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షులు దుంప చెంచిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 01.10.25
బుధవారం
షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## మంత్రి స్వామిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 30)

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని మంగళవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ప్రకాశం జిల్లా నూతన ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ప్రజల రక్షణ, మహిళల భద్రత, జిల్లాలో శాంతిభద్రతలు తదితర అంశాల పై ఇరువురు చర్చించారు.

# ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)

ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.32.23 లక్షల నిధుల చెక్కులను 63 మంది లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందని మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను ఆపకుండా సమర్ధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం రూ.కోట్లాది నిధులను వెచ్చిస్తుందన్నారు. ఆరోగ్యం కొరకు వైద్యశాలలలో చేరి, అధిక ఖర్చుతో ఇబ్బందులు పడుతున్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. దుర్గాష్టమి పండుగ రోజున 63 మందికి రూ.32.23 లక్షల రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నగదును చెక్కు రూపంలో లబ్ధిదారులకు అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తదుపరి కొండపి నియోజకవర్గంలో 880 మందికి 7.27 కోట్ల నిధులను సీఎంఆర్ఎఫ్

4

# బందోబస్తును ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 30)

ఒంగోలు నగరంలో దసరా నవరాత్రుల సందర్భంగా పలు దేవాలయాల వద్ద బందోబస్తును జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆకస్మికంగా పరిశీలించారు. దసరా నవరాత్రుల సందర్భంగా భక్తుల రద్దీ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ కోసం ఒంగోలు బాలాజీరావు పేటలోని శ్రీ పోలేరమ్మ ఆలయం, శ్రీ కనకదుర్గమ్మ ఆలయం సహా పలు ప్రముఖ దేవాలయాలలో బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. గంటపాలెం, మస్తాన్ దర్గా ప్రాంతాల్లో కూడా ఊరేగింపు మార్గాన్ని పరిశీలించి బందోబస్తు ఏర్పాట్ల పై పలు సూచనలు చేశారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా, ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ అధికారులకు సూచనలు చేశారు. ఆలయాల ప్రాంగణంలో, క్యూలైన్లలో, ప్రధాన ద్వారాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక సంఖ్యలో వచ్చే వాహనాలు, భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపు వంటి చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు రద్దీగా ఉండే సమయంలో జేబుదొంగలు చేతివాటాన్ని చూపిస్తారని అలాంటివి తావులేకుండా ప్రత్యేక టీంలను ఎర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకించి రద్దీ ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఉండేందుకు సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. రద్దీగా ఉండే సమయంలో ఆకాశమార్గం ద్వారా నిరంతరం డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలని సూచించారు.

4

### వన దుర్గదేవి అలంకరణతో అభయం ఇచ్చిన వాసవి మాత

### విశేష పూజలు నిర్వహించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, సారె సమర్పించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, సెప్టంబర్ 30)

దసరా దేవి నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు 9వ రోజు మంగళవారం నిత్య పూజలు అలంకారాలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి అమ్మవారు శ్రీ కనక దుర్గ దేవి తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రులు సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవిని, పార్వతి దేవి అమ్మవారిని శిద్దా రాఘవరావు దంపతులు విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. వన దుర్గ దేవి విశేష అలంకరణలో భక్తులను కరుణించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు. క్షేత్రంలో కొలువైవున్న వాసవి అమ్మవారికి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ పూల, సుగంధ, ఫల వృక్షాలతో సాక్షాత్తు సహజవనం వుట్టి పడేలా ఆలయంలో వినూత్నంగా ఏర్పాటు చేసిన అమ్మవారి అలంకారం విశేషంగా ఆకర్షించింది. వన దుర్గ దేవి అలంకరణ చూసేందుకు భక్తులు బారులు తీరారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ హరిహర క్షేత్రంలో వెంచేసి వున్నా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారె సమర్పించి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ వాసవి అమ్మవారికి విశేష పూజలు, పంచామృత సుగంధ ద్రవ్యాలు అభిషేకాలు, శ్రీ చక్రార్చన, ఉభయదాతలతో వాసవి మహిళలచే సామూహిక లలితా సహస్ర నామ పారాయణం శ్రీ నగరేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేక పూజా కార్యక్రమం శ్రీ చక్రార్చన నవావరణ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం మహిషాసుర మర్ధని అలంకరణో భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తారని రాత్రికి వాసవి అమ్మవారికి షోడశ హారతులు అందిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారు జలదంకి కృష్ణారావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ముప్పల శ్రీనివాసులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి రావికింద నరసింహారావు, ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మన్ చక్క వెంకట కేశవరావు, ఆర్యవైశ్య మహిళా నాయకురాలు కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ అరుణ, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గదేవి అలంకారంతో అమ్మవారు





4



# లోతట్టు ప్రాంతాల ప్రజలు అధైర్య పడొద్దు

### జిల్లా యంత్రాంగం అండగా ఉందని ప్రజలకు చెప్పండి

### ట్రాక్టర్లు, బోట్లు అందుబాటులో ఉండాలి

### పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 30)

కృష్ణ నది నీటి ప్రవాహక లోతట్టు ప్రాంతాల ప్రజలు అధైర్య పడవద్దని, జిల్లా యంత్రాంగం అండగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రేపల్లె రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఆర్డీఓ, భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు హ్యాబిటేషన్, పునరావాస కేంద్రాల ఇంచార్జిలతో వరద ప్రవాహ పరిస్థితిపై మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ బంగ్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణ నది నీటి ప్రవహక లోతట్టు ప్రాంతాల ప్రజలు అధైర్య పడవద్దని, జిల్లా యంత్రాంగం అండగా ఉందని అధికారులు లోతట్టు ప్రాంతాలు ప్రజలకు ధైర్యం చెప్పాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ట్రాక్టర్లు, బొట్లు సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల లో ఉన్న బాధితులకు అన్ని సౌకర్యాల ఉండేలా ఇంచార్జిలు చూసుకోవాలన్నారు. వరద ఉధృతి పెరిగిన ఎదుర్కొనడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో అంటువ్యాధులు కలగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవలని జిల్లా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. నీటి ప్రవాహం పరిస్థితిని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రీహ్యాబిటేషన్ల కేంద్రాలకు కేటాయించిన అధికారులు సిబ్బంది రాత్రి పగలు అక్కడే ఉండాలన్నారు. నదిలో నీటి ప్రవాహం తగ్గే వరకు జాగ్రత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మండల తహశీల్దార్లు, యంపిడిఓలు, హ్యాబిటేషన్, రీహ్యాబిటేషన్ ఇంచార్జిలు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బందోబస్తును ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



పోలీస్ అధికారులు, సిబ్బంది దసరా ఉత్సవాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సురక్షితమైన, భక్తిపూర్వకమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతల నిర్వహణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. దసరా నవరాత్రులు ఉత్సవాలు అయేంతవరకు పోలీసు సిబ్బంది అలసత్వం వహించవద్దన్నారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ కె వి రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, సింగరాయకొండ సీఐ హజరత్తయ్య, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.



## అష్టపూజ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 30)**
బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో మంగళవారం దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ, ప్రసాదు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం కమిటీ ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్ వడ్లపూటి నాగభూషణం, తిరివీధి లక్ష్మణరావు, ఓబుల శెట్టి చిన్న సుబ్బరాయుడు, జాయింట్ సెక్రెటరీ చిప్పగిరి ఆంజనేయులు, దేవతి వెంకట సుధాకర్, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పత్తి సాయి పవన్, ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, ఇమ్మడిశెట్టి హరి మనోజ్, సెక్రెటరీ గూడూరు తరుణ్, నవీన్ సముద్రాల, అడ్వైజర్ కొప్పరపు తరుణ్, జాయింట్ సెక్రటరీ మిట్ట సాయికుమార్, చీదెల్ల జగదీష్, ట్రెజరర్ ఓరుగంటి సాహసమిత్ర, కొప్పరపు గురు అంకిత్, జాయింట్ ట్రెజరర్ సముద్రాల సుబ్బారావు, మిట్టా సతీష్ కుమార్, మరియు పలువురు యువజన కమిటీ సభ్యులు తెలిపారు. రాత్రి అష్టపూజ దుర్గ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయకర్తలుగా స్వర్గీయ ప్రొద్దుటూరు శ్రీనివాసులు సతీమణి త్రిష్ణవేణిమ్మ, కుమారుడు ప్రొద్దుటూరు కిషోర్ కుమార్ సతీమణి రాజేశ్వరి కుమారుడు సాయి కార్తీక్, కుమార్తె అమృతవల్లి వారి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేయడం జరిగింది. దసరా మహొూత్సవం పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకునేందుకు విసెస సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చండీయాగం





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 30)**
కనిగిరి కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో దేవి నవరాత్రులు సందర్భముగా మంగళవారం దుర్గా సప్తశతి చండీ యాగం వైభవంగా నిర్వహించారు. దుర్గాష్టమి వేడుకలు కన్నులపండువగా జరిగాయి. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శినమిచ్చారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థానం అర్చకులు చోడా వీరభద్రస్వామి చండీ హెూమం నిర్వహించారు. అనంతరం సుహాసిని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలులో పాల్గొన్నా భక్తులుకు అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, శారద దంపతులు, దేవస్థానం కమిటీ కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, జాయింట్ సెక్రటరీ ఉప్పాల సుబ్బారావు, కమిటీ సభ్యులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మారెళ్ళ ఉమా కాంత్, మతుకు మల్లి భాస్కర్, అగస్త్యరాజు హనుమంతరావు, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా కార్యదర్శి కనమర్లపూడి లక్ష్మీ మోహన్, చక్కా హేమలత , ఉప్పాల శ్రీ హరి, కారం శెట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గదేవి అలంకారంతో అమ్మవారు





## కొలుపుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టంబర్ 30)**
మండలంలోని పిఆర్సి తండా గ్రామంలో మంగళవారం రాత్రి మంత్రాలమ్మ, మారెమ్మ కొలుపులు ఘనంగా నిర్వహించారు. ఈ కొలుపుల్లో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

కింద అందజేశామన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమ కొరకు త్వరలోనే సంజీవిని కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంతో పేదలను ప్రతినెల ఆదుకుంటుందన్నారు. ( శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఆటో డ్రైవర్ల సేవలకు రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని మరో రెండు రోజుల్లో అందిస్తుందన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి నిధి అందిస్తుందన్నారు. దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను అర్హులైన వారందరికీ ఇస్తున్నట్లు వివరించారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలందరికీ ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు 16 వేల డీఎస్సీ పోస్టులను భర్తీ చేయగా, మరో ఆరువేల పోస్టులను పోలీస్ శాఖలో భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విశేషంగా కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ

**నేడే జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద**

**2,27,105 మందికి పెన్షన్లు పంపిణీ**

**పెన్షన్లకు రూ.97.73 కోట్ల పంపిణీ**

**పెన్షన్లు లబ్ధిదారులు ఇంటి వద్ద ఉండాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 30)**
జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంద శాతం పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం 2,27,105 మందికి వివిధ రకాల పెన్షన్లకు రూ. 97.73 కోట్ల పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. 2025 అక్టోబర్ 1 బుధవారం ఉదయం నుండి పెన్షన్ చెల్లింపు జరుగుతుందని తెలిపారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందరాదని, అధికారులు మీ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. బుదవారం పెన్షన్ తీసుకోలేని వారికి గురువారం తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఎఆర్ అడిషనల్ ఎస్పీకి సన్మానం



## ఆత్మీయ వీడ్కోలు పలికిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు
## ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో
## ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**
సుదీర్ఘకాలంగా జిల్లా పోలీసు శాఖలో అంచెలు అంచెలుగా వివిధ హెూదాల్లో విధులు నిర్వహిస్తూ ఏఆర్ అడిషనల్ ఎస్పీ కొల్లూరు శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ కల్యాణ మండపంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను బహుకరిస్తూ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ సుదీర్ఘంగా 34 సంవత్సరాలపాటు పోలీసు శాఖలో విధులు నిర్వహించినట్టు తెలిపారు. పోలీసు ఉద్యోగానికి రిటైర్మెంట్ ఉన్నా, వ్యక్తిత్వానికి మాత్రం రిటైర్మెంట్ ఉండదన్నారు. పోలీసు ఉద్యోగం అనేది ప్రజలతో నిత్యం మమేకమయ్యే, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే బాధ్యతాయుతమైన ఉద్యోగమన్నారు. సుదీర్ఘకాలం విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు, కఠిన పరిస్థితులు ఎదుర్కొంటూ ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేయడం మరియు వారి పిల్లలను కూడా ఉన్నతంగా తీర్చిదిద్దడంలోను ఎనలేని కృషి చేసారని అభినందించారు. మంచి రచయిత మరియు సింగర్ అని, ఆరోగ్యవంతంగా ఉద్యోగ విరమణ పొందడం సంతోషంగా ఉందన్నారు. నచ్చిన వ్యాపకంతో శేష జీవితం గడపాలని సూచించారు. పోలీసు ఉద్యోగంలో సేవలందించేందుకు సహాయ, సహకారాలు అందించిన కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. డిపార్ట్‌మెంట్ కోసం మాత్రమే కాకుండా, సహచరుల సంక్షేమం కోసం కూడా అనేక సూచనలు, సలహాలు ఇచ్చి, సహాయ సహకారాలు అందించారని అన్నారు. రిటైర్మెంట్ అనేది ఒక కొత్త జీవన అధ్యాయం మొదలుకావడమే కాని, ముగింపు కాదని చెప్పారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని, పోలీసు శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా 1991వ సంవత్సరం పోలీసు శాఖలో ప్రవేశించారు. అనంతరం 2001వ సంవత్సరంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా ప్రమోషన్ పొందారు. ఆ తరువాత 2011వ సంవత్సరంలో డి.ఎస్.పీ.గా, 2025వ సంవత్సరంలో అదనపు ఎస్.పీ.గా ప్రమోషన్ పొంది, సుదీర్ఘమైన 34 సంవత్సరాలు పోలీసు శాఖలో సేవలందించారు. వారి సేవా కాలంలో 127 రివార్డులు, 20 నగదు రివార్డులు, 17 ప్రశంసాపత్రములు పొందడమే కాకుండా, మహెూన్నతమైన ఆంధ్రప్రదేశ్ పోలీసు సేవా పతకం పొందియున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్బీ సీఐ దేవప్రభాకర్, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ నాగరాజు, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామి రెడ్డి, ఎఆర్ఎస్సై లు, సిబ్బంది , వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






# శ్రీ లక్ష్మీ మాధవ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 30)**
శ్రీ లక్ష్మీ మాధవ స్వామికి చైర్మన్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు విజయలక్ష్మిలు పట్టు వస్త్రాలు సమర్పించారు. మంగళవారం దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా తురిమెళ్ళ శ్రీ లక్ష్మీ మాధవ స్వామి, శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్లకు 9వ రోజు ప్రధాన అర్చకులు డాక్టర్ నంద్యాల శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉభయదాతలుగా దేవస్థానం చైర్మన్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి (బిజెపి జిల్లా అధికార ప్రతినిధి) దంపతులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. బెల్లంకొండ సాహితీ రాయల్, సర్పంచ్ శ్రీమతి మాదా సుభద్ర గారు,టిడిపి నాయకులు శ్రీ మాదా నాగేశ్వరరావులు దంపతులు ఉభయదాతలుగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, టిడిపి నాయకులు వెంకటస్వామి, సంగతాల నాగేశ్వరరావు, దొరశేర్ల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జక్క శ్రీనివాసులు, యడవల్లి ఆదినారాయణ, రంగనాయకుల స్వామి దైవక్షేత్రం – శ్రీ కృష్ణదేవరాయ కాపు అన్న సత్రం కార్యదర్శి తోట చంద్రయ్య, బెల్లంకొండ వెంకటరంగయ్య తదితరులతో పాటు "బెల్లంకొండ" "మాదా" కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తుల కష్టాలు, ఆటంకాలు, సమస్యలు అధిగమించి, సుఖ శాంతులు, ధైర్యం, శక్తి, ధర్మ మార్గాన్ని సూచిస్తూ శ్రీలక్ష్మీ మాధవస్వామి వారు భక్తులకు, గ్రామ ప్రజలకు కృపాకటాక్షములు అందించారు.









# పేకాట రాయుళ్ల అరెస్ట్
## రూ.62,500 నగదు స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 30)**
మండలంలోని ఈగలపాడు గ్రామ వ్యవసాయ పొలాల్లో కొత్తముక్క ఆడుతున్నట్లు పొదిలి ఎస్ఐ వి వేమనకు సమాచారం అందింది. దీంతో వెంటనే ఎస్ఐ వి వేమన తన సిబ్బందితో కలిసి దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.62,500 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం చంద్రబాబు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎం వెంట ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు ఉన్నారు.

# శ్రీకాళహస్తి సన్నిధానంలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 30)**
శ్రీకాళహస్తిలో వాయులింగ రూపంలో కొలువైన ఆ పరమశివుని ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మంగళవారం తన కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాజీ దేవస్థాన పాలక మండలి సభ్యులు బుల్లెట్ జై శ్యామ్ రాయల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# వ్యాధుల పై ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
### కందుకూరు ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దుతాం
### స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 30)**

ప్రజారోగ్య పరిరక్షణలో వైద్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలని, వ్యాధుల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా చేపట్టిన "స్వస్థ నారి - సుశక్తి పరివార్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం కందుకూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో జరిగిన ప్రత్యేక వైద్య శిబిరంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత అధికంగా కనిపిస్తోందని, దీని నివారణకు ఆరోగ్య సిబ్బంది వారికి అవగాహన కల్పించాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధి కూడా తీవ్ర స్థాయిలో ప్రబలుతోందని, ప్రతిరోజు మా ఆఫీస్ నుంచి మూడు నుండి నాలుగు క్యాన్సర్ పేషెంట్లకు సిఫార్సు లేఖలు ఇస్తున్నామని, దీన్ని బట్టి పరిస్థితి అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఈ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, ఆరోగ్య సూత్రాలను ప్రజలకు వివరించాలని, హెల్త్ అధికారులు విధిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని చెప్పారు.

**దయాలసిస్ యూనిట్ సిబ్బందిపై హెచ్చరికలు**

ఎమ్మెల్యే ఇంటూరి ఆసుపత్రిలోని డయాలసిస్ యూనిట్, నెఫ్రో ప్లస్ ను సందర్శించి, దాని నిర్వహణపై డాక్టర్ శేషారెడ్డి గారిని పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన డయాలసిస్ యూనిట్ లో పనిచేసే టెక్నీషియన్లు రోగుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు, భోజన పంపిణీ విధానం గురించి కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు.


**ఆసుపత్రి అభివృద్ధికి సి.ఎస్.ఆర్ నిధులు**

కందుకూరు ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఇంటూరి హామీ ఇచ్చారు. ఉలవపాడు మండలం రామాయపట్నం పోర్ట్ పరిధిలో రాబోతున్న భారీ పరిశ్రమల నుండి సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించి ఆసుపత్రికి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1994లో 30 పడకల ఆసుపత్రిగా ప్రారంభమైన ఈ ఆసుపత్రి, ప్రస్తుతం 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందిందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య విషయంలో ఎంత మొత్తంలో అయినా నిధులు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని మరియు ముఖ్యమంత్రి సహకారంతో ఈ ఆసుపత్రి అభివృద్ధికి రాజీ లేకుండా ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.. ప్రతిరోజు 500 నుండి 600 మంది రోగులకు వైద్య సేవలు అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమ చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతలను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం సక్షమ్ సంస్థ ఆధ్వర్యంలో 10 మందికి అలింకో కంపెనీకి చెందిన వినికిడి మిషన్లను ఎమ్మెల్యే అందించారు. ఆపరేషన్ థియేటర్లను కూడా ఆయన పరిశీలించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఏరియా ఆసుపత్రి డాక్టర్లు మరియు సిబ్బంది ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, శిగా తిరుపాలు, మువ్వల భూషయ్య, ఈ

# బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలి

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 30)**

కందుకూరు డిఎస్పీ సిహెచ్ విబి సుబ్రహ్మణ్యం మంగళవారం ఉలవపాడు పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసారు. దీనిలో భాగంగా పోలీస్ స్టేషన్ నందు మెయింటైన్ చేస్తున్న అన్ని రికార్డ్స్ పరిశీలించారు. ఇందులో భాగంగా పిల్లలు, మహిళల పై నేరాలు, సీనియర్ సిటిజెన్లు, సైబర్ నేరాలు, మిస్సింగ్ కేసులు, సహజ మరణాలు కేసులు, ఆస్తి నేరాలు, బెట్టింగ్ యాప్‌లు, ఫైనాన్స్ వేధింపులు, ఆన్లైన్ లోన్ యాప్ లు, మైక్రో ఫైనాన్స్ నేరాలు, క్రికెట్ బెట్టింగ్ మొదలైన నేరాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటిని పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందే విధంగా, ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చేయమని చెప్పారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిసరాలను క్లీన్‌గా ఉంచుకోవాలని ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మకి సూచించారు. ఈ తనిఖీలో డిఎస్పితో పాటు కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ భాష, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







# రెండో రోజు బిందె సేవలో భక్తులకు దర్శనం ఇచ్చిన వాసవి మాత అమ్మవారు

### వాసవి మాత అమ్మవారి వెంబడి అలరించిన నృత్యాలు

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 30)**

దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారినీ మంగళవారం ఆర్యవైశ్య వర్తక సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధులలో బిందెసేవలో వాసవి మాత అమ్మవారు పలువురు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు వాసవి మాత అమ్మవారికి అడుగడుగున మంచినీరు వారు పోసి కొబ్బరికాయ సమర్పించి ప్రత్యేక హారతులు పలికారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావు, సెక్రెటరీ పైడిమర్రి సురేష్ బాబుతో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# ఎలుకల పేస్టు తిన్న మందుబాబు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**

మద్యం మత్తులో మద్దాల డేవిడ్ ఎలుకల పేస్టు తిని ఆసుపత్రి పాలైన సంఘటన సోమవారం రాత్రి పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ కొండ మీద చోటు చేసుకుంది.
ప్రస్తుతం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్నాడు.
డేవిడ్ పై ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ కూడా ఉంది.
పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈశ్వరి ఆలయంలో దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 30)

బద్వేలు పట్టణంలో మైదుకూరు రోడ్డులో వెలసిన శ్రీ జగన్మాత ఈశ్వరీ దేవి ఆశ్రమములో శరన్నవరాత్ర ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ జగన్మాత ఈశ్వరీ దేవి ఆలయంలో దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆశ్రమ పీఠాధిపతులు సుబ్బరాయుడు స్వామి, సివి నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో వేద పండితులుగా మహంకాళి వీర బ్రహ్మయ్య చార్యులు, ముత్తులూరి వీర శివ గణేష్ ఆచార్యులు, వడ్ల జగదీశ్వాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం నుండి గణపతి పూజ కుంకుమార్చన పూజ పంచామృతాభిషేకము నవగ్రహ పూజ నవగ్రహ శాంతి హెూమము విద వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకుని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకుని పలువురు భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. దుర్గాదేవి మాతకు ప్రత్యేక ఉభయ దాతలు పత్తి వెంకట నాగేంద్ర ప్రసాద్ (అడ్వకేట్) సతీమణి హేమలత కుమారులు సాకేత్ శ్రీరామ్ అనిరుద్, పబ్బతి సురేంద్ర బాబు సతీమణి నాగరత్న కుమారుడు యశ్వంత్, ముచ్చర్ల సుధాకర్ సతీమణి సుజాత కుమారుడు ప్రవీణ్, భూపాలం నాగరాజా సతీమణి విజయలక్ష్మి కుమారులు రాఘవేంద్రరావు, విష్ణువర్ధన్, సింగంశెట్టి రాధమ్మ కుమారుడు వెంకటసుబ్బయ్య సతీమణి సుప్రజా కుమారుడు మనోజ్ తేజ్ విద్యశ్రీ దెన్ వీక్ తేజ్,మునగాల వేణుగోపాల్ ఆచారి సతీమణి అరుణ కుమారుడు నాగ రాఘవాచారి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్త సీనియర్ సర్కులేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు సతీమణి నాగ పార్వతి, కమ్మర వెంకట రాజేష్, చిన్న బ్రహ్మయ్యచారి, సివి నాగేశ్వరరావు, తుమ్మలపెంట సురేష్ బాబు, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం), పబ్బతి సత్యనారాయణ, రమణ, సముద్రాల విజయ్ కుమార్, పబ్బతి హోజరత్, ఫైర్ ఆఫీస్ సిబ్బంది చెన్నయ్య కుటుంబ సభ్యులు, బలిజ సేవా సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మన ఊరికి ఆలయ పీఠాధిపతులు కమిటీ సభ్యులు ప్రత్యేక అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు.



# వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు పీజీ ఇన్ సర్వీస్ కోటా వ్యవహారంలో ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో జిల్లాలోనీ అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజలకు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అవసరమైన అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు నేడు ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన వైద్యులను జీజీహెచ్ నుంచి కమ్యూనిటీ వైద్యశాలల నుండి వైద్యులను కేటాయిస్తూ ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ఈ ప్రక్రియ పర్యవేక్షణకు 24/7 పనిచేసేలా ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో కంట్రోలు రూమ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు 1077, 08592-281400 ఫోన్ నెంబర్స్‌ను కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు వైద్య సేవలు అందడంలో ఏవైనా సమస్యలు ఉన్నా లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించిన వైద్యులకు ఏవైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కు కేటాయించిన ఫోన్ నెంబర్ల కు ఫోన్ చేయవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ కళాశాల నుండి 50 మంది వైద్యులను, కమ్యూనిటీ వైద్యశాలల నుండి 20 మంది వైద్యులను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వీరితో పాటు అనుభవం కలిగిన ఎంఎల్‌హెచ్‌పిలను వీరికి సహాయకులుగా నియమించడం జరిగింది. ప్రతి నియోజకవర్గంలో పర్యవేక్షణకు ఒకరిని ప్రోగ్రాం అధికారిగా నియమించడంతో పాటు ప్రతి మండల పరిధిలో ఒక 108 వాహనంను అత్యవసర కేసుల నిమిత్తం ప్రతి పిహెచ్‌సీకి మ్యాప్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉమెన్ జాబితాను ముందస్తు జాగ్రత్తలు నిమిత్తం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# సైబర్ నేరాల పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 30)

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో సోమవారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న సామాజిక ఆర్థిక భద్రత సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల గురించి గ్రామస్తులకు తగు సూచనలు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ,హెల్మెట్ వాడకపోవడం వల్ల ఎన్నో అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనుక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు ఇండ్ల చంద్రశేఖర్ రచించిన రెండు కథా సంపుటాల ఆవిష్కరణ సభ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)

ప్రముఖ కథా రచయిత డాక్టర్ ఇండ్ల చంద్రశేఖర్ రచించిన "బోరచెక్కు", "మ్యాజిక్ ఇఫ్" కథల సంపుటి ఆవిష్కరణ సభ బుధవారం ఒంగోలులోని సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి తెలిపారు. సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగే ఈ ఆవిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ప్రముఖ నాటక రచయిత డాక్టర్ పాటిబండ్ల ఆనందరావు పాల్గొంటారని తెలిపారు. బోరుచెక్కు కథల సంపుటిని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నూకతోటి రవికుమార్, "మ్యాజిక్ ఇఫ్" కథల సంపుటిని ప్రముఖ సాహితీవేత్త శ్రీరామకవచం సాగర్ ఆవిష్కరిస్తారని అన్నారు. ఈ రెండు కథా సంపుటలను ప్రముఖ సాహితీ విశ్లేషకులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, కాట్రగడ్డ దయానంద విశ్లేషణ చేస్తారని అన్నారు. కనుక కవులు, కథా రచయితలు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా యత్తపు కొండారెడ్డి కోరారు.

# మండవ పుల్లయ్యకు ఘన నివాళి






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 30)

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంగళవారం మండవ పుల్లయ్య 12వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ ,దామచర్ల ఆంజనేయులు, మండవ పుల్లయ్య విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ పుల్లయ్య మండలంలోని టిడిపి పార్టీకి ఎంతగానో బలోపేతం చేశాడని, పొన్నలూరు అభివృద్ధికి తన వంతు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల టిడిపి నాయకులు గుమ్మల్ల వెంకట్రావు, సన్న బోయిన నరసింహం, వడ్డే మాల్యాద్రి, పల్లపోతు రమేష్ బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మడతల కస్తూరి రెడ్డి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 30)

గొట్టం వారి వివాహ మహెూత్సవంలో పాల్గొన్న కనిగిరి జెడ్పీటిసి కనిగిరి మండలం ఏరువారిపల్లి పంచాయతీ ఆజిస్ పురం గ్రామ వాస్తవ్యులు గొట్టం అంజయ్య కాశి లక్ష్మిల కుమార్తె భార్గవి వివాహంలో వైసీపీ కనిగిరి మండల పార్టీ అధ్యక్షుడు మడతల కస్తూరి రెడ్డి పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ప్రెసిడెంట్ దమ్ము వెంకటయ్య, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, స్టేట్ వాలంటరీ జాయింట్ సెక్రెటరీ పూర్ణ భాస్కర్‌రెడ్డి, ఏరువారిపల్లి పంచాయతీ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు ఏరువ రవీందర్‌రెడ్డి, కనిగిరి మండల వాలంటరీ ఉపాధ్యక్షుడు పగడాల జగన్, మిట్ట రమేష్‌రెడ్డి, గొట్టం శ్రీరాములు, గొట్టం అంజికుమార్, మారం వెంకటేష్‌రెడ్డి, అంజయ్య, ఆంద్రియ, గురయ్యా, వీరంరెడ్డి కొండారెడ్డి, ఎస్ కే పెద్ద ఖాశీం, డాక్టర్ నాగబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వద్దు




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 30)

రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్నటువంటి మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయవద్దని మంగళవారం బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బాపట్ల జిల్లా పార్టీ ఆఫీసు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్న బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగ. నాగార్జున,రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి ఈపూరి.గణేష్, బాపట్ల జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు వాసిమల్ల.వాసు, ఎస్సీ విభాగం రాష్ట్ర సెక్రటరీ మండే విజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజెర్ల నారాయణ రెడ్డి, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఒబేద్, బాపట్ల నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బడుగు ప్రకాశ్, బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య తదితర రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ,మండల వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన త్రయాహ్నిక ఉపన్యాస యజ్ఞం

## ఉపన్యాసకుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులకి ఘన సత్కారం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)

అవిద్యను అంతమొందించటానికి శ్రీలలితా పరాభట్టారిక దశమహా విద్యలుగా అవతరించిందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. కేశవస్వామిపేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో మంత్రిప్రగడ నరసింహారావు స్మృత్యర్థం జరుగుతున్న త్రయాహ్నిక ఉపన్యాస య్జ్ఞంలో మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్యామలా వైభవంపై ప్రసంగించారు. లలితాదేవికి మంత్రిణిగా, ్ఞనస్వరూపిణిగా శ్యామలాదేవి ఆవిర్భవించిందన్నారు. పరమపామరుడైన వ్యక్తిని మహాకవి కాళిదాసుగా అనుగ్రహించి ఆచంద్రతారార్కం చిరకీర్తిని ఇచ్చిన నస్వరూపిణి శ్యామలాదేవి అని తెలిపారు. ముందుగా దేవస్థానం ఈఓ రావెళ్ల శివంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పది సంవత్సరాలుగా తన తండ్రిపేరు మీద ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తున్నామని నాటి నుంచి నేటి వరకు ఉపన్యాసకులుగా పొన్నూరు వేంకట శ్రీనివాసులు వారి ఆధ్యాత్మిక సేవలందిస్తున్నారని నిర్వాహకులు మంత్రిప్రగడ ప్రసాద్ అన్నారు. సంస్థ తరపున ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అన్నమయ్య సంగీత సేవాసమితి అధ్యక్షులు ఐ.మురళీకృష్ణ, అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కళ్లగుంట కృష్ణయ్య, పట్టణ కళాకారుల సమాఖ్య మాజీ అధ్యక్షురాలు ఏల్చూరి అనంతలక్ష్మి, ఆధ్యాత్మిక కళాసేవా సంస్థ జాతీయ కార్యదర్శి బుచ్చేశ్వరరావు, గాయకులు మువ్వా నాగేశ్వరరావు, గోవిందు, సిరిగిరి శ్రీనివాసరావు బి.ఎస్.ఎన్.ఎల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అర్చకస్వాములు నాగార్జునాచార్యులు, రాంబాబు ఆచార్యులు పూజా కార్యక్రమం నిర్వహించి వేదాశీర్వచనం అందజేశారు.

# అంతర్జాతీయ వేదిక పై చిన్నారుల విజయాలకు ఎమ్మెల్యే ఇంటూరి ప్రత్యేక అభినందనలు









(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 30)

కందుకూరు పట్టణానికి చెందిన చిన్నారులు తమ నాట్య ప్రతిభతో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై అద్భుతాలు సృష్టిస్తూ పట్టణానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. పట్టణంలోని శ్రీ నటరాజ నాట్యమండలి, సరస్వతీ నిలయం విద్యార్థులు ప్రతిష్టాత్మక "నోబెల్ వరల్డ్ రికార్డ్స్" లో స్థానం సంపాదించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ ఘనత సాధించిన చిన్నారులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అద్భుత నాట్య ప్రదర్శన చేసిన చిన్నారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సర్టిఫికెట్లు, షీల్డులు అందజేసి ఆశీర్వదించారు.

**ప్రతిభను ప్రోత్సహించాలి...**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు చిన్నారులు ప్రపంచ వేదికలపై తమ ప్రతిభను చాటడం ఎంతో గర్వంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో సైతం ఈ చిన్నారులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ విజయాల వెనుక నాట్య గురువులు తిరుమలశెట్టి వెంకట దత్తేశ్వరి, కె.ప్రేమ్ కుమార్ ల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

**విజయాల పరంపర**


నాట్య గురువు తిరుమలశెట్టి వెంకట దత్తేశ్వరి శిక్షణలో గత మూడేళ్లుగా ఈ సంస్థ చిన్నారులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతోంది.అంతర్జాతీయ గుర్తింపు 2024 డిసెంబర్ 8న అంతర్జాతీయ శాస్త్రీయ సంగీత మరియు నృత్య సంఘం నిర్వహించిన "శివతాండవం, రావణఘట్టం" కార్యక్రమంలో పాల్గొని, తిరుమలశెట్టి వెంకట దత్తేశ్వరి, చిత్రపు కార్తికవల్లి, చిత్రవు నాగ కృతికవల్లి, నాగసూరి హన్సిక నోబెల్ వరల్డ్ రికార్డ్స్ పుస్తకాల్లో స్థానం సంపాదించారు. జాతీయ పురస్కారాలు: ఈ ఏడాది సెప్టెంబర్ 14న హైదరాబాద్ రవీంద్రభారతిలో, 28న నెల్లూరు రేబాల టౌన్ హాల్లో జరిగిన కార్యక్రమాలలో లతికా, మన్విత, సహస్, గీతికా సహస్ర, హన్సిక, కార్తిక, కృతిక, సిరి, యశస్విని, సాన్వి, వాసవి, ప్రవిష్ణు, ఈషా, మాన్వి, మన్విత వంటి చిన్నారులు "రైజింగ్ స్టార్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" "ఆదిపరాశక్తి అవార్డులు" అందుకున్నారు. ఇంతకుముందు కూడా ఈ విద్యార్థులు "ఉగాది జాతీయ పురస్కారాలు", తిరుమల తిరుపతిలో జరిగిన "శ్రీ అన్నమయ్య పద నృత్యార్చన" వంటి కార్యక్రమాలలో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు.

# శ్రీగిరిలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## నేత్ర పర్వంగా హనుమంతు వాహన సేవ

## శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవం పై ఉపన్యాసంతో భక్తులను అలరించిన మొవ్వ వృషాద్రిపతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి తోమాల సేవ, తులసి దళాలతో సహస్రనామార్చన నిర్వహించారు. శ్రీవారికి హనుమంత వాహన సేవ నేత్ర పర్వంగా జరిగింది. హనుమంత వాహనం పై ఉభయ దేవేరులతో పాటు కొలువు తీరిన శ్రీ వారిని భక్తులు తనివితీరా దర్శించి పులకిత గాత్రులయ్యారు. ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు సాహితీ వాచస్పతి ఉపన్యాస చతురానన విశ్రాంత తెలుగు అధ్యాపకులు బహుముఖ ప్రజ్ఞాశాలి మొవ్వ వృషాద్రిపతి ( రేపల్లె ) శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైభవంతోపాటు శరన్నవరాత్రులలో జగన్మాత ఆరాధన వల్ల కలిగే సత్ఫలితాల గురించి భక్తులకు చక్కగా వివరించారు. దుర్గముడనే రాక్షసుని సంహరించినందున జగన్మాతకు దుర్గ అనే నామం వచ్చిందని, మాధవ వర్మ అనే తన భక్తుడైన రాజు రాజ్యంలో కరువు ఏర్పడగా ప్రజలను ఆదుకోవడం కోసం దుర్గా మాత బంగారు నాణాల వర్షం కురిపించిందని అందువల్ల ఆమెకు కనక దుర్గ అనే పేరు వచ్చిందని వృషాద్రిపతి వివరించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారితో పాటు శక్తి ఆరాధన వెనుక గల రహస్యాన్ని వృషాద్రిపతి భక్తులకు సరళ సుందరంగా వివరించి వారి అభినందనలకు పాత్రులయ్యారు.శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్ తదితరులు పాల్గొని మొవ్వ వృషాద్రిపతిని ఘనంగా సత్కరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం 7 గంటలకు శ్రీవారికి ఊంజల్ సేవ, శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్‌చే గాత్ర కచేరి జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రతినిధులు కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com